

# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

15 గురువారం అక్టోబర్ 2026 పేజీలు: 3




## శతాధిక వృద్ధుడు మృతి

కోదాడ - అక్టోబర్ 14 (సత్యనిష్ఠ) కోదాడ నియోజక వర్గ పరిధి లోని, నడిగూడెం మండలం రామాపురం గ్రామానికి చెందిన,శతాధిక వృద్ధుడు,స్వాతంత్ర్య సమర యోధుడు (108) సంవత్సరాల గుజ్జు రామచంద్రయ్య గత కొంత కాలంగా అనారోగ్యాన్ని గురై మృతి చెందారు ఆయన మృతి పట్ల స్థానిక సర్పంచ్ బూత్కూరి వెంకటరెడ్డి ,ఉప సర్పంచ్ నాగార్జున , సీనియర్ జర్నలిస్ట్ వీరాంజనేయులు, మారిశెట్టి నరసింహారావు పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు సంతాపం తెలిపి శ్రద్ధాంజలి ఘటించారు,

# సైబర్ మోసాల నివారణకు ప్రజలు అప్రమత్తం ఉండాలి

- బాధితులకు సత్వర పోలీస్ సేవలు
- దర్యాప్తులు వేగవంతం చేసి కేసుల్లో శిక్షలు పడేలా సిబ్బంది కృషి
- అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణాపై కఠిన చర్యలు



కోదాడ - అక్టోబర్ 14 (సత్యనిష్ఠ) కోదాడ డివిజన్ పోలీస్ అధికారుల సమీక్షలో జిల్లా ఎస్పీ కె. నర్సింహ ఐపీఎస్ ఆదేశాలు సైబర్ మోసాల నివారణకు ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ, పోలీస్ శాఖ ఎల్లప్పు డూ ప్రజలకు అందుబాటు లో ఉంటూ భద్రత కల్పించాలని, పోలీసు సేవలు అందించడంలో అలస్యం చేయొద్దు అని జిల్లా ఎస్పీ కె. నర్సింహ ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. బుధవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయం లో కోదాడ డివిజన్ పరిధి లోని పోలీస్ అధికారుల తో నిర్వహించిన నెలవారీ సమీక్ష సమావేశంలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, సైబర్ నేరాల నివారణ, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, కేసుల దర్యాప్తు, నేరస్తులకు శిక్షలు పడేలా తీసు కోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది సమర్థ వంతంగా పనిచేస్తూ బాధితుల కు సత్వర న్యాయం అందించాల ని, పోలీస్ సేవలు అందించడం లో ఎలాంటి ఆలస్యం చేయ వద్దని సూచించారు. సామాజిక అంశాలపై ప్రజలకు ఎప్పటి కప్పుడు అవగాహన కల్పిస్తూ సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తం చేయాలన్నారు. కేసుల దర్యాప్తులను ఆలస్యం చేయ కుండా నిర్ణీత గడువు లో పూర్తి చేసి, నిర్దేశించిన సమయం లోనే కోర్టులకు పంపించాలని ఎస్పీ సూచించారు. దర్యాప్తు సమయంలో సాక్ష్యాధారాల ను పక్కాగా సేకరించి, నమోదు చేయాలని, కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. నేరాల నియంత్రణ తో పాటు కేసుల్లో శిక్షల శాతం పెరిగేలా పోలీస్ అధికారులు సమన్వయం తో పని చేయాలని తెలిపారు. దొంగతనాల నివారణ లో భాగంగా బ్యాంకులు, ఏటీఎంలు, ఆర్థిక లావాదేవీలు నిర్వహించే కేంద్రాల వద్ద భద్రతా చర్యలను పటిష్ఠం చేయాలని, బ్యాంకు అధికారుల తో సమన్వయం చేసుకుంటూ నిఘా పెంచాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు, భౌతిక దాడులు, మద్యం మత్తులో వాహనాలు నడపడం వంటి ఘటనల ను నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాల ని ఆదేశించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై కఠినంగా వ్యవహ రించాలని తెలిపారు. పట్టణా ల్లో న్యూసెన్స్ సృష్టిస్తూ ప్రజల కు ఇబ్బందులు కలిగించే వ్యక్తుల ను గుర్తించి కేసులు నమోదు చేయాలన్నారు. రోడ్లపై ఆక్రమణల ను అరికట్టి, ప్రజలకు, వాహనదారు లకు ఇబ్బందులు కలగ కుండా చర్యలు తీసు కోవాలని సూచించారు. పేకాట, బెట్టింగ్ వంటి అసాంఘిక కార్య కలాపాల పై నిఘా పెంచి, సమాచారం సేకరించాల ని, వాటికి పాల్పడే వ్యక్తుల పై చట్టప్రకారం కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అవసర మైన చోట బైండోవర్ చర్యలు చేపట్టి అసాంఘిక కార్యకలాపాల ను అరికట్టాల ని స్పష్టం చేశారు. ఈ సమావేశం లో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, డీసీఆర్బీ డీఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ మగ్దుం అలీ, సైబర్ సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, క్లూస్ టీం ఇన్‌స్పెక్టర్ నవీన్ కుమార్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు శివశంకర్, చరమంద రాజు, రామ కృష్ణారెడ్డి, ప్రతాప్ లింగం, ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఎస్ఐకి తీవ్ర గాయాలు





సత్య నిష్ఠ ఆర్ సి హుజుర్నగర్ నేరేడుచర్ల: రోడ్డు ప్రమాదంలో ఎస్సై కి తీవ్ర గాయాలు అయినా సంఘటన బుధవారం నేరేడుచర్ల మండలం లో చోటు చేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నేరేడుచర్ల మండలం కందులవారి గూడెం గ్రామానికి చెందిన సతీష్ ఇటీవల మిర్యాలగూడ టూ టౌన్ ఎస్సైగా బదిలీ పై వచ్చారు. కాగా బుధవారం విధులకు హాజరయ్యే ందుకు తన బైక్‌పై వస్తుండగా, గుర్తుతెలియని వాహనం ఎస్సై బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదం లో సతీష్ తలకు తీవ్ర గాయాలు కాగా 108 వాహనంలో పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా మారడంతో మెరుగైన వైద్యం కోసం హుటా హుటిన హైదరాబాద్‌కు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.




## మహబూబ్ నగర్-నల్గొండ జిల్లాల మధ్య కొందరు వివాదాలు సృష్టిస్తున్నారు

- వివాదాలు సృష్టించడం సరికాదు
- తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**నల్లగొండ-అక్టోబర్ 14 (సత్యనిష్ట):**మహబూబ్నగర్ నల్గొండ జిల్లాల మధ్య కొందరు జల వివాదాలు సృష్టించేందుకుకుట్రలు చేస్తున్నారని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆయన కార్యాలయంలో నిర్వహించిన చిట్ చాట్ లో ఆయన మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రాంతాల మధ్య విభేదాలు తలెత్తకుండా చూడాలి పాలమూరు-రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి. ఎదుళ్ల రిజర్వాయర్ నుంచి రెండు జిల్లాలకు నీటి కేటాయింపులపై సామరస్యపూర్వకంగా వ్యవహరించాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించాలి. కరువు పరిస్థితుల నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలి .నల్గొండలోని క్యాంపు కార్యాలయంలో నేడు తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులు, జల వివాదాలు, కరువు పరిస్థితులు, విద్యుత్ సమస్యలు, రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులు తదితర అంశాలపై ఆయన మాట్లాడారు. గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఆనాడు సుదీర్ఘ పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. ఎంతోమంది త్యాగాలు, పోరాటాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణలో నేడు జిల్లాల మధ్య చిచ్చుపెట్టే విధంగా కొందరు వ్యవహరించడం బాధాకరం. ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించడం వల్ల రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం కలుగుతుంది" అని అన్నారు.మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాలను సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో పాలమూరు-రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకాలను చేపట్టడం జరిగిందన్నారు. పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలన్నారు. ఎదుళ్ల రిజర్వాయర్ నుంచి రోజుకు 1.5 టీఎంసీల నీటిని పాలమూరు ప్రాంతానికి, 0.5 టీఎంసీల నీటిని డిండి ఎత్తిపోతల పథకానికి కేటాయించేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు.నార్లాపూర్ నుంచి నీటిని తరలించాలంటే అదనపు ఖర్చుతో పాటు ఎక్కువ సమయం అవసరమవుతుందని, అనుమతుల సమస్యలు కూడా ఎదురయ్యే అవకాశం ఉందని వివరించారు.నల్గొండ జిల్లా దశాబ్దాలుగా ఫ్లోరైడ్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రాంతమని గుర్తుచేశారు. ఈ విషయంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు చొరవ తీసుకోవాలని, రెండు జిల్లాల కు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఎల్ నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయని, ఈ నేపథ్యంలో కరువు పరిస్థితులు నెలకొన్నాయని, జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గిపోవడంతో జలవిద్యుత్ ఉత్పత్తి కూడా తగ్గిందని వివరించారు.ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు అధిక నీరు అవసరమయ్యే పంటలకు బదులుగా ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు.

## దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో

# పందుల స్వైర విహారం

**ఆసుపత్రి సూపరింటెండెంట్, కాంట్రాక్టు క్లీనింగ్, మెయింటెనెన్స్ ఇన్-ఛార్జ్ ప్రవీణ్ రెడ్డి నిర్లక్ష్యం వల్లే ఈ దుస్థితి అంటున్న రోగులు**

**దేవరకొండ-అక్టోబర్ 14(సత్య నిష్ఠ):** దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పరిశుభ్రత పూర్తిగా లోపించింది. ఆసుపత్రి ఆవరణలో, వార్డుల చుట్టూ, కిచెన్ దగ్గర పందులు స్వైర విహారం చేస్తున్నాయని పేషెంట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరోగ్యం బాగు చేసుకోవడానికి వస్తే, ఇక్కడి అపరిశుభ్ర వాతావరణం వల్ల మరింత అనారోగ్యం పాలవుతున్నామని రోగులు, వారి బంధువులు వాపోతున్నారు. ఆసుపత్రిలో ఎక్కడ చూసినా చెత్త, మురుగు నీరు, దుర్వాసనతో నిండి ఉందని ఆరోపిస్తున్నారు.

**ప్రధానంగా వినిపిస్తున్న ఆరోపణలు**

1. క్లీనింగ్ ం మెయింటెనెన్స్ సక్రమంగా జరగడం లేదు.
2. ఆసుపత్రి గేటు, ప్రహరీ గోడ నిర్మాణం సరిగా లేకపోవడంతో వీధి పందులు లోపలికి వస్తున్నాయి.
3. కాంట్రాక్టు సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

దీనిపై ఆసుపత్రి సూపరింటెండెంట్ మరియు క్లీనింగ్& మెయింటెనెన్స్ బాధ్యులు ప్రవీణ్ రెడ్డి గారు వెంటనే స్పందించి, పందుల బెడదను అరికట్టి, ఆసుపత్రిలో పరిశుభ్రతను పాటించాలని, ఉన్నతాధికారులు



తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు, రోగుల బంధువులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి ఆరోగ్యంతో పోవాలా? లేక అనారోగ్యంతో తిరిగి రావాలా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది.

## బరకత్ గూడెం, నడిగూడెం-మోతె డబుల్ రోడ్డు విస్తరణ చేపట్టాలి

- నడిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు బాధ్యత వహించాలి
- బీసీ సంఘం రాష్ట్ర నాయకులు బెల్లంకొండ నవీన్ గౌడ్ డిమాండ్

**కోదాడ - అక్టోబర్ 14 (సత్యనిష్ట)** కోదాడ నియోజకవర్గంపరిధిలోని నడిగూడెం: బరకత్ గూడెం-నడిగూడెం, నడిగూడెం-మోతె రహదారులను డబుల్ రోడ్లుగా విస్తరింప చేయాలని, నడిగూడెం మండల నికి మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలని బీసీ సంఘం రాష్ట్ర నాయకులు బెల్లంకొండ నవీన్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. సరైన రహదారి ప్రయాణ సౌకార్యాలు (కనెక్టివిటీ) లేక పోవడం వల్ల నడిగూడెం మండలం అభివృద్ధి లో వెనుకబడు తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఈ రహదారుల



విస్తరణకు సంబంధించి తగిన చర్యలు చేపట్టక పోవడంతో ప్రజలు రాకపోకల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటు వున్నారని పేర్కొన్నారు. రహదారులను విస్తరించడం ద్వారా ప్రయాణ సౌకర్యాలు మెరుగు పడటంతో పాటు, వ్యవసాయం, వ్యాపారాలు, విద్య, వైద్య సేవలకు మెరుగైన అనుసంధానం ఏర్పడు తుందని తెలిపారు. ఈ సమస్యను కాంగ్రెస్ మండల నాయకులు స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రభుత్వం లో నైనా నడిగూడెం మండలానికి తగిన గుర్తింపు లభించేలా ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలని కోరారు. సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రహదారుల విస్తరణకు అవసర మైన ప్రతిపాదనలు, నిధుల కేటాయింపు, నిర్మాణ పనుల ప్రారంభానికి చర్యలు చేపట్టా లని బెల్లంకొండ నవీన్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. నడిగూడెం మండల ప్రజల దీర్ఘకాలిక రవాణా సమస్యను పరిష్కరించి, ప్రాంత అభివృద్ధికి బాటలు వేయాలని ఆయన కోరారు.

# ఘనంగా మూల మంత్ర హోమం

**కోదాడ - అక్టోబర్ 14 (సత్యనిష్ట)** కోదాడ నియోజకవర్గం పరిధిలోని నడిగూడెం మండలం స్థానిక శ్రీ షిరిడి సాయిబాబా మందిరం లో రెండు రోజులు గా శిఖర ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. బుధవారం మూలమంత్ర హోమం ఘనంగా భక్త శ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్య లో ఈ హోమం లో పాల్గొని భగవంతుడు కృపకు పాత్రలు అయ్యారు. ఆలయ అర్చకులు రాజశేఖర శర్మ ఆధ్వర్యం లో అర్చక బృందం నిర్వహించిన హోమాలు అందరినీ ఆకట్టు కున్నాయి. యంత్ర స్థాపన, శిఖర స్థాపన, మహా పూర్ణాహుతి, మంగళ నీరాజనం కార్యక్రమాల ను అత్యంత



వైభోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు దంపతులు పీటల పై కూర్చున్నారు. రెండు రోజులు గా శిఖర ప్రతిష్ట కార్యక్రమాల ను భక్తులు కనుల విందుగా తిలకించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా ఆలయ కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు. తీర్థ ప్రసాదాల స్వీకరణ అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు రేపాల పురుషోత్తం, మొరిశెట్టి రమణా రావు, బుస్సా మహేష్, శ్రీనివాస రావు, దయాకర్, సూరిబాబు, మోహన్ రావు, చంద్ర మోహన్, పసుపు లేటి బిక్షం, మండవ వెంకటేశ్వర రావు, కృష్ణయ్య, బాలాజీ నాయక్, బెల్లంకొండ సత్య నారాయణ, భవిరిశెట్టి వెంకట రత్నం తదితరులు పాల్గొన్నారు. అనంతరం దాతలను, అర్చక బృందాన్ని ఘనంగా సన్మానించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి



- **నవంబర్ 6 వరకు ఓటరుగా నమోదు చేసుకోవాలని పట్టభద్రులకు విజ్ఞప్తి**
- **పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించిచాలి**
- **ప్రభుత్వానికి బుద్ధి చెప్పేలా బిఆర్ఎస్‌కు అండగా నిలవాలి**
- **మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి**

**నల్లగొండ-అక్టోబర్ 14 (సత్య నిష్ట):** ఖమ్మం – నల్గొండ – వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రులంతా నవంబర్ 6వ తేదీ వరకు ఓటరుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని నల్లగొండ మాజీ శాసనసభ్యుడు కంచర్ల భూపాల్ రెడ్డి సూచించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లుగా నమోదు చేయించుకోవాలని కోరుతూ పలువురి గృహాలకు వెళ్లి వారిని కోరడంతో పాటు వారి వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం యేటా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తామని మోసం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే యువకులు, పట్టభద్రులంతా ఓటరుగా నమోదు చేయించుకుని BRS పార్టీకి వెన్నుదన్నుగా నిలవాలని కోరారు. తెలంగాణ జాతిపిత కేసీఆర్ నాయకత్వంలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలబడుతున్న ఏనుగుల రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసేలా బాధ్యత తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు సైతం ఎన్నో హామీలు ఇచ్చి ఏ ఒక్కటి అమలు చేయలేదని విమర్శించారు. PRC, DAల విషయంలో, జూరా రద్దు అంశంలో, 317 GO, 46 GOల విషయంలో అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు దాటినా ఏ ఒక్క హామీని అమలు చేయని ప్రభుత్వంపై తిరగబడాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గ్రాడ్యుయేట్లుగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు, ఆశా వర్కర్లు, అంగన్వాడి ఉద్యోగులు, ూజూా లు, పంచాయతీ కార్యదర్శులు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఇలా అందరూ ప్రభుత్వ ఉద్యోగులుBRSఅభ్యర్థి రాకేష్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## దసరా వేడుకలను సోదరభావంతో నిర్వహించుకోవాలి

- **పిల్లల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలి**
- **రెచ్చగొట్టే పోస్టులు ప్రచారం చేయొద్దు**
- **ఎస్సై ఇరుగు రవి**



**తిప్పర్తి, అక్టోబర్ 14 (సత్య నిష్ట):** దసరా సెలవుల నేపథ్యంలో ప్రజలు, తల్లిదండ్రులు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తిప్పర్తి మండల ఎస్సై ఇరుగు రవి సూచించారు. దసరా పండుగను ప్రశాంతంగా, సోదరభావంతో జరుపుకోవాలని కోరారు. పండుగ వేళ గ్రామాల్లో గొడవలు, ఘర్షణలకు తావివ్వకూడదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించేవారు సీటు బెల్టు ధరించాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వార్తలు, రెచ్చగొట్టే పోస్టులు ప్రచారం చేయరాదన్నారు. సెలవుల్లో పిల్లలు చెరువులు, బావులు, కాలువల వద్దకు ఒంటరిగా వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై సూచించారు. రోడ్లపై ఆటలు ఆడరాదని, రోడ్డు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బాణసంచాను పెద్దల పర్యవేక్షణలోనే కాల్చాలని సూచించారు. బతుకమ్మలను నీటి ప్రదేశాల్లో నిమజ్జనం చేసేటప్పుడు చిన్నపిల్లలను నీటి దగ్గరకు తీసుకెళ్లకుండా జాగ్రత్త వహించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో 112 నంబర్ కు ఫోన్ చేయాలని, ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

# ఎన్ హెచ్ఎం ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

- **రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలి**
- **సమ్మెకు మద్దతు తెలిపిన సీఐటీయూ నాయకులు**




**నల్లగొండ-అక్టోబర్ 14 (సత్య నిష్ట):**నేషనల్ హెల్త్ మిషన్ ఎన్ హెచ్ ఎం స్కీం లో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సి సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం, జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్యలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేషనల్ హెల్త్ మిషన్ స్కీం లో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికుల అంతా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నల్గొండ జిల్లా కలెక్టరేట్ ముందు జరుగుతున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని బుధవారం రెండవ రోజు వారు సందర్శించి సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చీఎవీ ఉద్యోగులందరిని క్రమబద్ధీకరణ చేయడం వలన రాష్ట్ర ప్రభుత్వాకి అదనపు ఆర్థిక భారం ఉండదని అన్నారు. సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా ఆదేశాల ప్రకారం ప్రతి ఉద్యోగికి క్యాడర్ ఫిక్సేషన్ అమలు చేసి 100% గ్రాస్ శాలరీ చెల్లించాలని డిమాండ్ చేశారు.ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలను రద్దుచేసి చీఎవీ ఉద్యోగులందరిని స్టేట్ హెల్త్ సొసైటీ (ూసూ) లోనే కొనసాగించి వారికి (ౄూూ=ూఎ) ద్వారా నేరుగా వేతనాలు చెల్లించాలని కోరారు.ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్రంలోని చీఎవీ ఉద్యోగికి (2022 నుండి) 5% ఇంక్రిమెంట్ మరియు 8% లాయల్టీ బోనస్ ఇవ్వాలని,ఇతర ప్రభుత్వ శాఖలలో మాదిరిగా చీఎవీ మహిళా సిబ్బందికి కేడర్ తో సంబంధం లేకుండ 180 రోజుల వేతనంతో కూడిన ప్రసుతి సేలవులు మంజూరు చేయాలని, చీఎవీ ఉద్యోగి మరణించినట్లయితే వారి కుటుంబాకి 20 లక్షల ఎక్స్రేషియా/ ఇన్సూరెన్స్ తో పాటు కుటుంబంలో ఒకరికి వారి విద్యార్హతకు అనుకూలంగా ఉద్యోగ అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ప్రతి చీఎవీ ఉద్యోగికి ఉద్యోగ భద్రతతో పాటు EHS/ESI సౌకర్యం కల్పించాలని, NHMలో పనిచేస్తున్న ఉద్యోగులందరికి ప్రతి నెల 5వ తేది లోపు జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.పెండింగ్ లో ఉన్న 9 నెలల PRC మరియు ఏరియర్స్ ను తక్షణమే విడుదల చేయాలని,G.O n.o 60 మరియు 1195 ప్రకారం తక్షణమే పెంచిన వేతనం చెల్లించాలి అదేవిధంగా తగ్గినవారికి పూర్వ వేతనం చెల్లించాలని కోరారు. తక్షణమే ఎన్ హెచ్ ఎం ఉద్యోగులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించి విరమణ కృషి చేయాలని ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు లేనియెడల మిగతా ప్రజా కార్మిక సంఘాలను సహకారంతో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నేషనల్ హెల్త్ మిషన్– జాయింట్ యాక్షన్ కమిటీ (NHM-JAC) నాయకులు డాక్టర్ హరిప్రియ డాక్టర్ దయానంద్, డాక్టర్ గణేష్, ఉపేందర్ ,తరాల సురేష్, ఎండి ఖలీమ్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు